Re-Forma

Developing global ministry outcomes

# రీ-ఫార్మా

ప్రపంచ పరిచర్య ఫలితాలను అభివృద్ధి చేయడం

## కార్యక్రమము ఎ:

## ఫలితాలు మరియు సూచించిన ప్రశ్నలు

ఇక్కడ చూపిన ఫలితాలు సాధించడానికి మరియు ఫలితాలను బోధించడంలో మీకు సహాయపడటానికి సూచించిన ప్రశ్నలు మీరు ఉపయోగించుకోవచ్చు . ఈ ప్రశ్నలు తప్పనిసరి కాదని గమనించండి మరియు ఇతర మార్గాలను కూడా మీరు ఉపయోగించవచ్చు.

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| **1 . లేఖనాలను తెలుసుకోవడానికి,** సాధారణంగా పరిశుద్ధ గ్రంథ వేదాంత శాస్త్రం, పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన లను పరిశీలిస్తారు | |
| 1.1 పాత నిబంధనలోని 10 ప్రధాన సంఘటనలను వివరించండి మరియు పాత నిబంధనలోని కనీసం 10 ప్రధాన పాత్రల కథలను పంచుకోండి | పాత నిబంధనను తెలుసుకోవడం ఎందుకు ప్రాముఖ్యమో, 10 సంఘటనలు మరియు పది పాత్రలను ఉపయోగించి. కొత్తగా జన్మించిన క్రైస్తవునికి వివరించండి. |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| **1.2** యేసు పాత నిబంధన ప్రవచనాలను ఎలా నెరవేర్చాడో 5 ఉదాహరణలు ఉపయోగించి వివరించండి | క్రొత్త నిబంధనలో చాలా తరచుగా యేసు పాత నిబంధన ప్రవచనాన్ని నెరవేర్చాడని ఎందుకు వ్రాయబడిందో సంఘ సభ్యుడు అర్థం చేసుకోలేడు మరియు పాత నిబంధనలోని ప్రవచనాలను వెదకడానికి అతనికి చాలా సమయం తీసుకుంటుంది. అలాంటి వివరాలను అధ్యయనం చేసి, తెలుసుకుంటే, యేసు పట్ల మన విశ్వాసం మరియు ప్రేమ అభివృద్ధి చెందడానికి ఎందుకు సహాయపడుతుందో అతనికి కొన్ని ఉదాహరణలతో వివరించండి. |
| 1.3 యేసు చెప్పిన కనీసం 5 ప్రధాన బోధలను సంగ్రహించండి | యేసు యొక్క ప్రతి ప్రధాన బోధనకు ఒక ఉదాహరణ ఇవ్వండి, సలహా కోరుకునే సంఘ సభ్యునికి ఉపదేశించడానికి లేదా ప్రోత్సహించడానికి మీరు దాన్ని ఎలా ఉపయోగిస్తారు. |
| 1.4 యేసు యొక్క మరణం మరియు పునరుత్థానం ఎందుకు అంత ప్రాముఖ్యమైనవో వివరించండి | యేసు కేవలం ప్రవక్త అని, కానీ ఎల్లప్పుడూ విజయం సాధిస్తాడు అని అనుకొనే ఒక ముస్లిం మిత్రుడికి, యేసు ఎందుకు చనిపోవలసి వచ్చింది మరియు ఆయన పునరుత్థానం ద్వారా విజయానికి మార్గం ఎందుకు వేయబడిందో వివరించండి. |
| 1.5 ఈ రోజు ఇతరులను శిష్యులనుగా చేయడానికి యేసు నకు తన శిష్యులతో ఉన్న సంబంధం యొక్క ప్రాముఖ్యతను వివరించండి | మీ స్థానిక సంఘములో తన శిష్యులతో యేసు నకు వున్న సంబంధ సూత్రాలను ఎలా అమలు చేయాలి? |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| 1.6 అపోస్తలుల కార్యముల గ్రంథములోని 10 ప్రధాన సంఘటనలను వివరించండి | మీ సంఘ చరిత్రకు అపోస్తలుల కార్యముల గ్రంథములోని ఆ సంఘటనలు ఎలా ప్రాముఖ్యతనిస్తాయో వివరించండి. |
| 1.7 పౌలు యొక్క కీలక బోధనలలో కనీసం మూడు వివరించండి | పౌలు యొక్క ఆ బోధలు మీ స్వంత ఆధ్యాత్మిక జీవితానికి ఎంతవరకు సహాయపడుతున్నాయో వివరించండి. |
| **2. విశ్వాసం వలన జీవించడం:** సాధారణంగా ఆచరణాత్మక వేదాంత శాస్త్రం, పరిశుద్ధ గ్రంథ వ్యాఖ్యాన శాస్త్రం, చిన్న పిల్లల పరిచర్య, సంఘ నిర్వాహకం, సంబంధాలు అని పిలువబడతాయి | |
| 2.1 సమర్ధవంతంగా బోధించండి లేదా ఉపదేశించండి | మీ అభిప్రాయం ప్రకారం, మీరు బోధించిన లేదా ఉపదేశించిన ఉత్తమ సందేశం ఏది మరియు మీ బలహీనమైన సందేశం ఏది? మీ సమాధానానికి కారణాలు చెప్పండి. |
| 2.2 పరిశుద్ధ గ్రంధము లోని ఒక భాగాన్ని ఒక సమూహానికి విజయవంతంగా వివరించండి | మీరు ఒక వచనాన్ని తోటి క్రైస్తవులకు బాగా అర్ధం చేసుకోవడానికి మరియు దాని ప్రకారం జీవించడానికి సహాయపడే విధంగా స్పష్టంగా చెప్పిన రెండు సందర్భాలను వివరించండి. అవి ఎందుకు అంత ప్రభావవంతంగా ఉన్నాయి? |
| 2.3 జీవితంలోని అన్ని రంగాలలో ఆత్మ యొక్క ఫలాన్ని ఫలించండి మరియు వినయం, యధార్ధత | క్రొత్త నిబంధనలో వివరించిన ఆత్మ ఫలానికి మరియు మీ చుట్టుపక్కల సంస్కృతి మరియు సమాజం మధ్య |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| మరియు నిరాడంబరతను సాధన చేయండి | వున్న దానికి పదునైన వ్యత్యాసాన్ని మీరు ఎక్కడ చూసారు? |
| 2.4 ఆధ్యాత్మిక విభాగాలను జాబితా చేయండి, వివరించండి మరియు అబ్యాసం చేయండి | మీరు ఎక్కువగా పోరాడే రెండు ఆధ్యాత్మిక విభాగాలు ఏవి మరియు వాటి గురించి మీరు ఏమి చేస్తున్నారు? |
| 2.5 సంఘముతో వున్న సంబంధాలకు పరిశుద్ధ గ్రంథ నీతి సూత్రాలను వర్తింపజేయండి. | మీ సంఘము యొక్క శ్రేయస్సు మరియు భవిష్యత్తుకు కీలక ప్రాముఖ్యత కలిగిన మూడు నైతిక విలువలు మరియు సూత్రాలను జాబితా చేయండి మరియు ఎందుకు వివరించండి. |
| 2.6 ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులతో సంబంధాలతో సహా అన్ని సంబంధాలలో కరుణ, ఆదరణ మరియు క్షమాపణలను ప్రదర్శించండి. | "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు" అంటే ఏమిటి మరియు యేసు క్రీస్తు మరియు పరిశుద్ధ గ్రంధము ఎందుకు అంతగా నొక్కిచెప్పారు? ఒక నిర్దిష్ట వైకల్యం లేదా బాధ కలిగించే పరిస్థితిని ఉదాహరణగా ఉపయోగించండి. |
| 2.7 దయ మరియు ఆతిథ్యాన్ని అభ్యాసం చేయండి | ఒక సంఘు సభ్యురాలు ఆమె అభిప్రాయం ప్రకారం, ప్రత్యక్షంగా సాక్ష్యమివ్వడం మరియు ఇతరులకు బోధించడం మాత్రమే పరిశుద్ధగ్రంథ మార్గం మరియు మిగతావన్నీ సమయం వృధా. దయచేసి మీ పరిశుద్ధగ్రంథము చేతిలో పట్టుకుని, దయ మరియు ఆతిథ్యం వలన ఎందుకు సమయం వృధా కాదని, అయితే సువార్తకు సాక్షి అని వాదించండి. |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| **3. బహిరంగ కూటములు**, సాధారణంగా సువార్త, మిషన్స్, శిష్యత్వం అని పిలుస్తారు | |
| 3.1 మిషన్ కోసం ఇతరులను ప్రేరేపించండి | మీ తోటి విశ్వాసులను మిషన్లలో పాల్గొనమని మీరు కోరె ఒక ప్రసంగాన్ని సిద్ధం చేయండి. మీ ప్రారంభ బిందువుగా పరిశుద్ధగ్రంథము ను వాడండి. |
| 3.2 కుటుంబం, స్నేహితులు మరియు అపరిచితులతో సువార్తను సమర్థవంతంగా పంచుకోండి | సువార్తను వ్యక్తిగతంగా మరియు బహిరంగంగా పంచుకోవడానికి మీ సంఘము మరియు మీ సంస్కృతిలో ఒకటి లేదా రెండు ముఖ్యమైన అవరోధాలుగా, మీరు ఏమి చూస్తారు? ఈ అడ్డంకుల కారణంగా సాక్ష్యమివ్వని వారిని మీరు ఎలా సరిదిద్దుతారో వివరించండి. |
| 3.3 సువార్త లేదా మిషన్ యొక్క నిర్దిష్ట రూపంలో కనీసం ఒక వ్యక్తి ఉపదేశకుడుగా వుండాలి | సువార్త మరియు మిషన్ రంగంలో తన ప్రత్యేక వరమును అభివృద్ధి చేసుకునే విధంగా మీరు ఒకరిని ఎలా ఉపదేశకునిగా మరియు శిష్యునిగా విజయవంతంగా మార్గనిర్దేశం చేశారో వివరించండి. |
| 3.4 సంస్కృతి కంటే పరిశుద్ధగ్రంధం ఎందుకు ప్రాముఖ్యమైనదో వివరించండి | వారి సంస్కృతి మరియు చుట్టుపక్కల సమాజం వారి సాంస్కృతిక పద్ధతులను అనుసరించడానికి బదులుగా, వారు పరిశుద్ధగ్రంధం విలువలు మరియు ప్రమాణాలను విని మరియు అనుసరించుట వలన |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | బాగా ప్రయోజనం పొందిన మూడు ఉదాహరణల జాబితా పెట్టండి. |
| 3.5 పరిచర్య కోసం సాంకేతికత మరియు సోషల్ మీడియాను ఉపయోగించండి | మీ పరిసర ప్రాంతాలలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతికత / సోషల్ మీడియా సాధనం ఏమిటి మరియు ఎందుకు? వృత్తిపరంగా సాధ్యమైనంతగా ఉపయోగించడానికి మీరు మరియు మీ సంఘం ఎంత పెట్టుబడి పెడుతున్నారు? |
| 3.6 సేవక నాయకత్వాన్ని ప్రదర్శించండి | మీ సంఘము లోని ఒక సంఘ నాయకుడిని గౌరవించాలని మరియు ఇతరులు ఆయనకు సేవ చేయాలని భావిస్తున్న వారికి, యేసు ఎందుకు భిన్నంగా వ్యవహరించాడు మరియు సంఘ సోపానక్రమం యొక్క క్రైస్తవ దృక్పథం నుండి ఇది ఎందుకు ముఖ్యమైనది వివరించండి. |
| 3.7 సంఘ నాయకత్వంలో పనిచేయడానికి యితరులు కనీసం 3 మందిని గుర్తించి శిక్షణ ఇవ్వండి | నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి మీరు ఎవరికైనా సహాయం చేసిన మూడు విధానాలను జాబితా చేయండి మరియు వివరించండి. |
| **4.** వినడం **మరియు ప్రోత్సహించడంను**, సాధారణంగా సలహాలు, కుటుంబం అని పిలుస్తారు | |
| 4.1 సంక్షోభ సమయాల్లో అనగా మరణం, వైవాహిక సమస్యలు, అనారోగ్యం మొదలైన వాటిలో | తీవ్రమైన బాధలో ఉన్న వారికి మీరు సహాయం చేయగలిగిన మూడు |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| యితరులను ఆదరించండి మరియు సహాయం చేయండి | సందర్భాలను వివరించండి మరియు చర్చించండి. |
| 4.2 ఒక జంటకు వారి వివాహం, మరణం, వైవాహిక సమస్యలు, అనారోగ్యం మొదలైన వాటికి సిద్ధం కావడానికి సహాయం చేయండి | మీ సంస్కృతిలో భవిష్యత్ వివాహం కోసం మూడు ముఖ్యమైన సమస్యలు ఏమిటి? దయచేసి వివరించండి. |
| 4.3 దేవుడు పరిశుద్ధ గ్రంధములో పిల్లలను వాడుకున్న కనీసం 7 కథలను వివరించండి | పిల్లల గురించి మీ స్థానిక సంఘములో సవాలు చేయవలసి వస్తే మీరు ఏ రెండు కథల గురించి బోధిస్తారు, మరియు ఎందుకు? |
| 4.4 పిల్లల పట్ల యేసు వైఖరి ద్వారా సంఘము ను ఎలా మార్చాలో వివరించండి | పిల్లల పట్ల యేసు వైఖరిని (ఎ) మీ సంస్కృతితో మరియు (బి) మీ స్థానిక సంఘము తో పోల్చండి. యేసు మీ సంస్కృతిని మరియు మీ సంఘము ని సవాలు చేసే రెండు సారూప్యము గల విషయాలను జాబితా చేయండి. |
| 4.5 పరిచర్యలో పిల్లలు మరియు యవ్వనస్తులు తమంతట తాము పాల్గొనేటట్లు చేయుట | మీ సంఘము లో పిల్లలతో లేదా పెద్దలతో కలిసి పనిచేయడం మీకు తేలికగా అనిపిస్తుందా? ఇది ఎందుకు మరియు మీ ప్రాధాన్యత ఎక్కడ ఉద్భవించిందో ప్రతిబింబించండి (ఉదా., మీ కుటుంబంలో). |
| 4.6 వివాహం మరియు కుటుంబంలో విశ్వాసం మరియు ప్రేమను పెంచుకోండి | వివాహం యొక్క ఆధ్యాత్మిక స్థితి మరియు తండ్రి మరియు తల్లి మధ్య సంబంధం పిల్లల అభివృద్ధిపై ఇంత గొప్ప |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | ప్రభావాన్ని చూపడానికి మూడు కారణాలను జాబితా చేయండి. |
| 4.7 తండ్రులు లేనందువలన కలిగే ప్రభావాన్ని వివరించండి | ఒక సంఘ సభ్యుడు తన పిల్లలతో మరియు సలహాదారులతో కలిసి ఉండటం మరియు వారికి నేర్పించడం కంటే, పనిలో, సమాజంలో, రాజకీయాలలో లేదా సంఘములో చురుకుగా ఉండటం చాలా ముఖ్యం అని మీరు ఎలా వాదిస్తారు? ఏమైనప్పటికీ అతని భార్య దీనిని బాగా చేయగలదా? |
| **5.** విశ్వసనీయమైన విశ్వాసం, దీనిని సాధారణంగా క్రమబద్ధమైన వేదాంత శాస్త్రం, నైతిక ప్రవర్తన, సంఘ చరిత్ర, నిర్వాహకత్వం అని పిలుస్తారు. | |
| 5.1 లోపం లేని మంచి సిద్ధాంతాన్ని నమ్మండి మరియు ఆచరించండి | లోపం లేని మంచి సిద్ధాంతం ఎందుకు ప్రాముఖ్యమైనది? |
| 5.2 క్రొత్త నిబంధన యొక్క ముఖ్య సిద్ధాంతాలను సంగ్రహించండి మరియు వివరించండి | మీ అభిప్రాయం ప్రకారం, కొత్తగా జన్మించిన క్రైస్తవుడు వీలైనంత త్వరగా అర్థం చేసుకోవలసిన ప్రధాన సిద్ధాంతాలు ఏవి మరియు ఎందుకు? |
| 5.3 సంఘ చరిత్రలో 3 ముఖ్యమైన సంఘటనలను వివరించండి | తోటి క్రైస్తవుడు సంఘ చరిత్రపై తనకు ఆసక్తి లేదని, మరియు పరిశుద్ధ గ్రంథం తెలుసుకోవడం అతనికి సరిపోతుందని వాదిస్తే, మీరు ఎలా స్పందిస్తారు? అధ్యయనం చేయదగిన ఏ సంఘటనను |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | (లేదా వ్యక్తిని) మీరు సూచిస్తారు? మీ సమాధానానికి కారణాలు చెప్పండి |
| 5.4 వారి తెగ (లేదా సంఘ ఉద్యమం) ఎలా ఉనికిలోకి వచ్చిందో వివరించండి | తోటి విశ్వాసికి మంచి ఉదాహరణ ఇవ్వాలనుకుంటే మీ తెగ మరియు సంఘ స్థాపకుల్లో ఏ వ్యక్తిని మీరు ఎన్నుకుంటారు? ఈ వ్యక్తి ఇతరులకు ఏ విధాలుగా విశ్వాసం నకు మాదిరిగా ఉంటాడు? |
| 5.5 గృహ నిర్వాహకత్వం, ఇవ్వడం మరియు సమర్పణలకు పరిశుద్ధ గ్రంథ ఆధారాన్ని వివరించండి | మీ పరిశుద్ధ గ్రంథము ను ఉపయోగించి, పరిచర్యకు ఉదారంగా ఇవ్వమని విశ్వాసులను ప్రేరేపించే ముఖ్యమైన 5 క్రొత్త నిబంధన భాగాలను తెలియ చేయండి. |
| 5.6 శ్రేయస్సు సువార్త బైబిల్ యేతర మరియు అనైతికమైనది ఎందుకు వివరించండి. (గమనిక: మీ ప్రాంతంలో శ్రేయస్సు సువార్త సమస్య కాకపోతే, అతి ముఖ్యమైన సమస్యను ఎంచుకోండి.) | సంఘమును విడిచిపెట్టి, ఆరోగ్యం మరియు సంపద గూర్చి చెప్పే సువార్త బోధకుడి సంఘానికి హాజరు కావాలని కోరుకుంటూ, తద్వారా మరింత విజయవంతమైన జీవితం కలుగుతుందని ఆశించే మీ సంఘ సభ్యునికి మూడు పరిశుద్ధ గ్రంథ వాదనలను వివరించండి. |
| 5.7 సంఘము యొక్క ప్రాముఖ్యతను వివరించండి | మీ సంఘము లోని ఒకరు యేసును ప్రేమిస్తారు కాని తన సంఘము లోని ఇతర క్రైస్తవులతో కలిసి రావడం చాలా భారమని భావిస్తారు. అతను ఇంట్లో ఉండకూడదని అందరితో కలిసి రావాలని మీరు ఎలా వాదిస్తారు? |

Developing global ministry outcomes

# రీ-ఫార్మా

ప్రపంచ  పరిచర్య ఫలితాలను  అభివృద్ధి  చేయడం

# కార్యక్రమము బి:

## ఫలితాలు మరియు సూచించిన ప్రశ్నలు

ఇక్కడ చూపిన ఫలితాలు సాధించడానికి మరియు ఫలితాలను బోధించడంలో మీకు సహాయపడటానికి సూచించిన ప్రశ్నలు మీరు ఉపయోగించుకోవచ్చు . ఈ ప్రశ్నలు తప్పనిసరి కాదని గమనించండి మరియు ఇతర మార్గాలను కూడా మీరు ఉపయోగించవచ్చు.

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| 1. ***లేఖనాలను చదవడం మరియు తెలుసుకోవడం 1*** | |
| 1.2 పాత నిబంధన ప్రవచనాన్ని యేసు ఎలా నెరవేర్చాడో 5 ఉదాహరణలు ఉపయోగించి వివరించండి | క్రొత్త నిబంధనలో చాలా తరచుగా యేసు పాత నిబంధన ప్రవచనాన్ని నెరవేర్చాడని ఎందుకు వ్రాయబడిందో సంఘ సభ్యుడు అర్థం చేసుకోలేడు మరియు పాత |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
| --- | --- |
| | నిబంధనలోని ప్రవచనాలను వెదకడానికి అతనికి చాలా సమయం తీసుకుంటుంది.<br>అలాంటి వివరాలను అధ్యయనం చేసి, తెలుసుకుంటే, యేసు పట్ల మన విశ్వాసం మరియు ప్రేమ అభివృద్ధి చెందడానికి ఎందుకు సహాయపడుతుందో అతనికి కొన్ని ఉదాహరణలతో వివరించండి. |
| **2. లేఖనాలను చదవడం మరియు తెలుసుకోవడం 2** | |
| 2.1 యేసు చేసిన కనీసం 5 ప్రధాన బోధలను సంగ్రహించండి | యేసు యొక్క ప్రతి ప్రధాన బోధనకు ఒక ఉదాహరణ ఇవ్వండి, సలహాలు కోరుకునే సంఘ సభ్యునికి ఉపదేశించడానికి లేదా ప్రోత్సహించడానికి మీరు దాన్ని ఎలా ఉపయోగిస్తారు. |
| 2.2 యేసు యొక్క మరణం మరియు పునరుత్థానం ఎందుకు అంత ప్రాముఖ్యమైనవో వివరించండి | యేసు కేవలం ప్రవక్త అని, కానీ ఎల్లప్పుడూ విజయం సాధిస్తాడు అని అనుకొనే ఒక ముస్లిం మిత్రుడికి, యేసు ఎందుకు చనిపోవలసి వచ్చింది మరియు ఆయన పునరుత్థానం ద్వారా విజయానికి మార్గం ఎందుకు వేయబడిందో వివరించండి. |
| 2.3 ఈ రోజు ఇతరులను శిష్యులనుగా చేయడానికి యేసు నకు తన శిష్యులతో ఉన్న సంబంధం యొక్క ప్రాముఖ్యతను వివరించండి | మీ స్థానిక సంఘము లో తన శిష్యులతో యేసునకు వున్న సంబంధ సూత్రాలను ఎలా అమలు చేయాలి? |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| **3. లేఖనాలను చదవడం మరియు తెలుసుకోవడం 3** | |
| 3.1 అపోస్తలుల కార్యముల గ్రంథములోని 10 ప్రధాన సంఘటనలను వివరించండి | మీ సంఘ చరిత్రకు అపోస్తలుల కార్యముల గ్రంథములోని ఆ సంఘటనలు ఎలా ప్రాముఖ్యతనిస్తాయో వివరించండి. |
| 3.2 పౌలు యొక్క కీలక బోధనలలో కనీసం మూడు వివరించండి | పౌలు చేసిన ఆ బోధనలు మీ స్వంత ఆధ్యాత్మిక జీవితానికి ఎంతవరకు సహాయపడుతున్నాయో వివరించండి. |
| **4. విశ్వాసం వలన జీవించడం 1** | |
| 4.1 జీవితంలోని అన్ని రంగాలలో ఆత్మ యొక్క ఫలాన్ని ఫలించండి మరియు వినయం, యధార్థత మరియు నిరాడంబరతను సాధన చేయండి | క్రొత్త నిబంధనలో వివరించిన ఆత్మ ఫలానికి మరియు మీ చుట్టుపక్కల సంస్కృతి మరియు సమాజం మధ్య వున్న దానికి  పదునైన వ్యత్యాసాన్ని మీరు ఎక్కడ చూసారు? |
| 4.2 ఆధ్యాత్మిక విభాగాలను జాబితా చేయండి, వివరించండి మరియు అబ్యాసం చేయండి | మీరు ఎక్కువగా పోరాడే రెండు ఆధ్యాత్మిక విభాగాలు ఏవి మరియు వాటి గురించి మీరు ఏమి చేస్తున్నారు? |
| **5. విశ్వాసం వలన జీవించడం 2** | |
| 5.1 సంఘముతో వున్న  సంబంధాలకు పరిశుద్ధ గ్రంథ  నీతి సూత్రాలను వర్తింపజేయండి | మీ సంఘము యొక్క శ్రేయస్సు మరియు భవిష్యత్తుకు ముఖ్యమైన ప్రాముఖ్యత కలిగిన మూడు నైతిక విలువలు మరియు సూత్రాలను జాబితా చేయండి మరియు ఎందుకు వివరించండి. |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| 5.2 శ్రేయస్సు సువార్త బైబిలుపేతర మరియు అనైతికమైనదని వివరించండి. | సంఘమును విడిచిపెట్టి, ఆరోగ్యం మరియు సంపద గూర్చి చెప్పే సువార్త బోధకుడి సంఘానికి హాజరు కావాలని కోరుకుంటూ, తద్వారా మరింత విజయవంతమైన జీవితం కలుగుతుందని ఆశించే మీ సంఘ సభ్యునికి మూడు పరిశుద్ధ గ్రంథ వాదనలను వివరించండి. |
| 5.3 సంస్కృతి కంటే పరిశుద్ధ గ్రంథము ఎందుకు ప్రాముఖ్యమైనదో వివరించండి | వారి యొక్క సంస్కృతి మరియు చుట్టుపక్కల సమాజం వారి సాంస్కృతిక పద్ధతులను అనుసరించడానికి బదులుగా, వారు పరిశుద్ధగ్రంథం విలువలు మరియు ప్రమాణాలను విని మరియు అనుసరించుట వలన బాగా ప్రయోజనం పొందిన మూడు ఉదాహరణల జాబితా పెట్టండి. |
| **6. సంబంధాలు: సమాచారము అందించుట మరియు క్షమించుట** | |
| 6.1 ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులతో సంబంధాలతో పాటు అన్ని రకాల సంబంధాలలో కరుణ, ఆదరణ మరియు క్షమాపణలను ప్రదర్శించండి | "నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు" అంటే ఏమిటి మరియు యేసు క్రీస్తు మరియు పరిశుద్ధ గ్రంధము ఎందుకు అంతగా నొక్కిచెప్పారు? ఒక నిర్దిష్ట వైకల్యం లేదా బాధ కలిగించే పరిస్థితిని ఉదాహరణగా ఉపయోగించండి. |
| 6.2 దయ మరియు ఆతిథ్యాన్ని పాటించండి | ఒక సంఘ సభ్యురాలు ఆమె అభిప్రాయం ప్రకారం, ప్రత్యక్షంగా సాక్ష్యమివ్వడం మరియు ఇతరులకు బోధించడం మాత్రమే |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | పరిశుద్ధగ్రంథ మార్గం మరియు మిగతావన్నీ సమయం వృధా. దయచేసి మీ పరిశుద్ధగ్రంథము  చేతిలో పట్టుకుని, దయ మరియు ఆతిథ్యం వలన  ఎందుకు సమయం వృధా కాదని, అయితే సువార్తకు సాక్షి అని వాదించండి. |
| **7. మీ జీవిత భాగస్వామిని మరియు మీ పిల్లలను ప్రేమించడం** | |
| 7.1 వివాహం మరియు కుటుంబంలో విశ్వాస్యతను మరియు ప్రేమను పెంచుకోండి | వివాహం యొక్క ఆధ్యాత్మిక స్థితి మరియు తండ్రి మరియు తల్లి మధ్య సంబంధం పిల్లల అభివృద్ధిపై ఇంత గొప్ప ప్రభావాన్ని చూపడానికి మూడు కారణాలను జాబితా చేయండి. |
| 7.2 తండ్రులు లేనందు వలన కలిగే ప్రభావాన్ని వివరించండి | ఒక సంఘ సభ్యుడు తన పిల్లలతో మరియు సలహాదారులతో కలిసి ఉండటం మరియు వారికి నేర్పించడం కంటే, పనిలో,  సమాజంలో,  రాజకీయాలలో లేదా సంఘములో చురుకుగా ఉండటం చాలా ముఖ్యం అని మీరు ఎలా వాదిస్తారు?  ఏమైనప్పటికీ అతని భార్య దీనిని బాగా చేయగలదా? |
| **8. నాయకులుగా సేవ చేయడం: పరిశుద్ధతను ధరించుకోవడం** | |
| 8.1 సేవక నాయకత్వాన్ని ప్రదర్శించండి | మీ సంఘము లోని ఒక సంఘ నాయకుడిని గౌరవించాలని మరియు ఇతరులు ఆయనకు సేవ చేయాలని భావిస్తున్నవారికి,  యేసు ఎందుకు |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | భిన్నంగా వ్యవహరించాడు మరియు సంఘ సోపానక్రమం యొక్క క్రైస్తవ దృక్పథం నుండి ఇది ఎందుకు ముఖ్యమైనది వివరించండి. |
| 8.2 సంఘ నాయకత్వంలో సేవచేయడానికి కనీసం 3 మందిని గుర్తించి శిక్షణ ఇవ్వండి | నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి మీరు ఎవరికైనా సహాయం చేసిన మూడు విధానాలను జాబితా చేయండి మరియు వివరించండి. |
| 8.3 మిషన్ పరిచర్య కోసం ఇతరులను ప్రేరేపించండి | మీ తోటి విశ్వాసులను మిషన్ పరిచర్య లో పాల్గొనమని మీరు కోరిన ఒక ప్రసంగాన్ని సిద్ధం చేయండి. మీ ప్రారంభ బిందువుగా పరిశుద్ధ గ్రంధమును ను వాడండి. |
| 8.4 సువార్త లేదా మిషన్ యొక్క నిర్దిష్ట రూపంలో కనీసం ఒక వ్యక్తి ఉపదేశకుడుగా వుండాలి | సువార్త మరియు మిషన్ పరిచర్య లో తన ప్రత్యేక వరమును అభివృద్ధి చేసు కోవడానికి మీరు ఒకరిని ఎలా విజయవంతంగా మార్గనిర్దేశం చేశారో వివరించండి. |
| **9. నమ్మదగిన విశ్వాసం: విశ్వసించుట మరియు జీవించడం** | |
| 9.1 క్రొత్త నిబంధన యొక్క కీలక సిద్ధాంతాలను సంగ్రహించండి మరియు వివరించండి | మీ అభిప్రాయం ప్రకారం, కొత్తగా జన్మించిన క్రైస్తవుడు వీలైనంత త్వరగా అర్థం చేసుకోవలసిన ప్రధాన సిద్ధాంతాలు ఏవి మరియు ఎందుకు? |
| 9.2 సంఘము యొక్క ప్రాముఖ్యతను వివరించండి | మీ సంఘము లోని ఒకరు యేసును ప్రేమిస్తారు కాని తన సంఘము లోని ఇతర క్రైస్తవులతో కలిసి రావడం చాలా భారమని భావిస్తారు. అతను ఇంట్లో |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
|---|---|
| | ఉండకూడదని అందరితో కలిసి రావాలని మీరు ఎలా వాదిస్తారు? |
| 9.3 గృహ నిర్వాహకత్వం, ఇవ్వడం మరియు సమర్పణలకు పరిశుద్ధ గ్రంథ ఆధారాన్ని వివరించండి | మీ పరిశుద్ధ గ్రంథము ను ఉపయోగించి, పరిచర్యకు ఉదారంగా ఇవ్వమని విశ్వాసులను ప్రేరేపించే ముఖ్యమైన 5 క్రొత్త నిబంధన భాగాలను తెలియ చేయండి. |
| **10. బోధన: ప్రజలు నేర్చుకోవడానికి సహాయం చేస్తుంది.** | |
| 10.1 సమర్థవంతంగా బోధించండి లేదా ఉపదేశించండి | మీ అభిప్రాయం ప్రకారం, మీరు చెప్పిన లేదా బోధించిన ఉత్తమ సందేశం ఏది మరియు మీ బలహీనమైన సందేశం ఏది? మీ సమాధానానికి కారణాలు చెప్పండి. |
| 10.2 ప్రజల సమూహానికి పరిశుద్ధ గ్రంథ భాగాన్ని విజయవంతంగా వివరించండి | మీరు ఒక వచనాన్ని తోటి క్రైస్తవులకు బాగా అర్థం చేసుకోవడానికి మరియు జీవించడానికి సహాయపడే విధంగా వివరించిన రెండు సందర్భాలను చెప్పండి. అవి ఎందుకు అంత ప్రభావవంతంగా ఉన్నాయి? |
| 11. **వినడం మరియు ప్రోత్సహించడం** | |
| 11.1 వారి వివాహానికి సిద్ధం కావడానికి ఒక జంటకు సహాయం చేయండి. | మీ సంస్కృతిలో భవిష్యత్ వివాహం కోసం మూడు ముఖ్యమైన సమస్యలు ఏమిటి? దయచేసి ఎందుకు వివరించండి. |
| 11.2 ఇతరులను వారి కష్ట పరిస్థితులలో అనగా వారి మరణం, వైవాహిక సమస్యలు, అనారోగ్యం, మొదలైన | తీవ్రమైన బాధలో ఉన్న వారికి మీరు సహాయం చేయగలిగిన మూడు సందర్భాలను వివరించండి మరియు చర్చించండి. |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
| --- | --- |
| సందర్భాలలో ఆదరించండి మరియు సహాయం చేయండి | |
| 12.1 కుటుంబం, స్నేహితులు మరియు అపరిచితులతో సువార్తను సమర్ధవంతంగా పంచుకోండి | సువార్తను వ్యక్తిగతంగా మరియు బహిరంగంగా పంచుకోవడానికి మీ సంఘము మరియు మీ సంస్కృతిలో ఒకటి లేదా రెండు ముఖ్యమైన అవరోధాలుగా, మీరు ఏమి చూస్తారు? ఈ అడ్డంకుల కారణంగా సాక్ష్యమివ్వని వారిని మీరు ఎలా సరిదిద్దుతారో వివరించండి. |
| 12.2 పరిచర్య కోసం సాంకేతికత మరియు సోషల్ మీడియాను ఉపయోగించండి | మీ పరిసర ప్రాంతాలలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతికత / సోషల్ మీడియా సాధనం ఏమిటి మరియు ఎందుకు? వృత్తిపరంగా సాధ్యమైనంతగా ఉపయోగించడానికి మీరు మరియు మీ సంఘం ఎంత పెట్టుబడి పెడుతున్నారు? |
| **13.** చిన్న పిల్లలను రానియ్యుడి | |
| 13.1 దేవుడు చిన్న పిల్లలను ఉపయోగించుకున్న పరిశుద్ధ గ్రంధము లోని కనీసం 7 కథలను వివరించండి | చిన్న పిల్లల గురించి మీ స్థానిక సంఘములో సవాలు చేయవలసి వస్తే మీరు ఏ రెండు కథల గురించి బోధిస్తారు, మరియు ఎందుకు? |
| 13.2 పరిచర్యలో పిల్లలు మరియు యవ్వనస్తులు తమంతట తాము పాల్గొనేటట్లు చేయుట | మీ సంఘములో పిల్లలతో లేదా పెద్దలతో కలిసి పనిచేయడం మీకు తేలికగా అనిపిస్తుందా? ఇది ఎందుకు మరియు మీ ప్రాధాన్యత ఎక్కడ ఉద్భవించిందో |

| ఫలితాలు | సూచించిన ప్రశ్నలు |
| --- | --- |
| | ప్రతిబింబించండి (ఉదా., మీ కుటుంబంలో). |
| 13.3 చిన్నపిల్లల పట్ల యేసు వైఖరి సంఘమును ఎలా మార్చుతుందో వివరించండి | పిల్లల పట్ల యేసు వైఖరిని ఎ) మీ సంస్కృతితో మరియు బి) మీ స్థానిక సంఘము తో పోల్చండి. యేసు మీ సంస్కృతిని మరియు మీ సంఘమును సవాలు చేసే రెండు విషయాలను మరియు రెండు విషయాలను జాబితా చేయండి. |
| 1**4.** మన మూలాలను జ్ఞాపకం చేసుకోవడం | |
| 14.1 సంఘ చరిత్రలో 3 ముఖ్యమైన సంఘటనలను వివరించండి | తోటి క్రైస్తవుడు సంఘ చరిత్రపై తనకు ఆసక్తి లేదని, మరియు పరిశుద్ధ గ్రంథం తెలుసుకోవడం అతనికి సరిపోతుందని వాదిస్తే, మీరు ఎలా స్పందిస్తారు? అధ్యయనం చేయదగిన ఏ సంఘటనను (లేదా వ్యక్తిని) మీరు సూచిస్తారు? మీ సమాధానానికి కారణాలు చెప్పండి. |
| 14.2 వారి తెగ (లేదా సంఘ ఉద్యమం) ఎలా ఉనికిలోకి వచ్చిందో వివరించండి | తోటి విశ్వాసికి మంచి ఉదాహరణ ఇవ్వాలనుకుంటే మీ తెగ మరియు సంఘ స్థాపకుల్లో ఏ వ్యక్తిని మీరు ఎన్నుకుంటారు? ఈ వ్యక్తి ఇతరులకు ఏ విధంగా విశ్వాసం నకు మాదిరిగా వుంటాడు? |